www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

## కోటి రూపాయలు విలువ చేసే నిషేధిత డ్రగ్స్ ను స్వాధీనం

3



హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 209 | ఆదివారం | 22- 12 - 2024 | ఎడిటర్ : పి. జయరాం | పేజిలు : 8 | వెల : 4

# ప్రజల ప్రాణాలు పోతుంటే ఊరుకోం..



- తొక్కిసలాటలో మహిళ మృతి.. కోమాలో బాలుడు
- మానవత్వం లేని ఇలాంటి వాళ్లను అరెస్టు చేస్తే..
- నీచమైన భాషతో ప్రభుత్వాన్ని బద్నాం చేసే యత్నం
- ప్రాణాలు పోయినా ఏమీ అనొద్దనడం న్యాయమా?
- ప్రాణాలు పోతే మాత్రం ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు
- సినీ పరిశ్రమకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరిక



తొలిఅడుగు, హైదరాబాద్ : ఒక్కపూట జైలుకు వెళ్లి వచ్చిన హీరో ఇంటికి సినీ ప్రముఖులంతా క్యూ కట్టారు. ఆయనకు ప్రమాదం జరిగిందా? ఏమైనా జబ్బు పడ్డారా? హీరోను పరామర్శించేందుకు క్యూ కట్టిన సినీ ప్రముఖుల్లో ఒక్కరైనా బాధిత కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదు!? సినిమా చూడటానికి వెళ్లిన కుటుంబంలో మహిళ చనిపోతే 11వ రోజు వరకు హీరో, నిర్మాత ఎవరూ వారిని పరామర్శించలేదు. కనీసం ఆస్పత్రిలో ఉన్న ఆ పిల్లాడి దగ్గరకు పోలేదు. ఇది ఏ 2

## ఇస్రో, ఈసా.. మధ్య ఒప్పందం



తొలిఅడుగు, న్యూఢిల్లీ : వ్యోమగాములకు శిక్షణ, పలు పరిశోధనలకు సంబంధించిన కార్యకలాపాలపై సహకరించేందుకు యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ తో ఒప్పందంపై సంతకం చేసినట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శనివారం పేర్కొంది. ఈ ఒప్పందంపై ఇస్రో చీఫ్ ఎస్ సోమనాథ్, ఈసా డైరెక్టర్ జోసెఫ్ అష్బాచర్ ఒప్పందంపై సంతకం చేశారు. రెండు సంస్థలు 2

## హుండీలో పడిన ఐఫోన్

### దేవుడి ఆస్తిగా ప్రకటించిన ఆలయం



తొలిఅడుగు, చెన్నై: ఆలయంలోని హుండీలో ఒక వ్యక్తి కానుకలు వేశాడు. అయితే అతడి చేతిలోని ఐఫోన్ పొరపాటున హుండీలో పడింది. కంగారు పడిన ఆ వ్యక్తి ఈ విషయాన్ని ఆలయ అధికారులకు చెప్పాడు. తన ఐఫోన్ తిరిగి ఇవ్వాలని కోరాడు. అయితే హుండీలోకి 2

## అసెంబ్లీలో ప్రభుత్వం ఆమోదించిన కీలక బిల్లులు




తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిరవధిక వాయిదా పడ్డాయి. ఏడు రోజుల పాటు సభ జరుగగా.. 37.44 గంటల పాటు నడిచింది. ఈ సమావేశాల్లో మొత్తం 8 బిల్లులు పాస్ చేశారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం నుంచే 2

## షూటింగ్‌లకు ఏపీకి రండి



తొలిఅడుగు, అమరావతి : తెలంగాణలో సినిమా పరిశ్రమపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సినీ పరిశ్రమలో కలకలం రేపుతుండగా మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ షూటింగ్‌లకు ఏపీకి రావాలని పిలుపునివ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. పుష్ప – 2 సినిమా విడుదల సందర్భంగా సంధ్య థియేటర్‌లో బెనిఫిట్ షో ప్రదర్శనను చూసేందుకు హీరో అల్లుఅర్జున్ అక్కడికి వచ్చిన రాగా జరిగిన తొక్కిసలాటలో మహిళ మృతి చెందగా ఆమె కుమారుడు ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నాడు. ఈ ఘటనలో హీరో అల్లు అర్జున్ బాధ్యతా రహితంగా వ్యవహరించారని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో శనివారం పలు వ్యాఖ్యలు చేశారు. 11 రోజుల వరకు బాధిత కుటుంబం వద్దకు హీరో, నిర్మాత వెళ్లలేదని.. బాధిత కుటుంబాన్ని హీరో, నిర్మాత 2

## కోర్టు బయట వ్యక్తిని నరికి చంపిన గ్యాంగ్



తొలిఅడుగు, తిరువనంతపురం: ఒక వ్యక్తిపై గ్యాంగ్ దాడి చేసింది. ఆ గ్యాంగ్ సభ్యులు కొడవళ్లతో ఆ వ్యక్తి వెంటపడ్డారు. కోర్టు బయట నరికి చంపారు. గ్యాంగ్‌కు చెం 2

## శ్రీతేజ్ కుటుంబానికి రూ.25 లక్షల చెక్కు



తొలిఅడుగు, హైదరాబాద్ : సంధ్య థియేటర్ ఘటనలో గాయపడి కిమ్స్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న బాలుడు శ్రీతేజ్ కుటుంబానికి రూ.25 లక్షల ఆర్థిక సహాయాన్ని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అందించారు. తెలంగాణ అసెంబ్లీ వేదికగా తన కుమారుడు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా రూ.25 లక్షల చెక్కును బాధిత కుటుంబానికి అందజేస్తానని మంత్రి కోమటిరెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ఆస్పత్రికి వెళ్లి బాలుడి కుటుంబాన్ని పరామర్శించిన ఆయన వారికి ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2

## వర్మకు షాక్



2

## గాజాపై ఇజ్రాయెల్ సైన్యం దాడులు

## 77 మంది మృతి



తొలిఅడుగు డెస్క్ : గాజాపై ఇజ్రాయెల్ సైన్యం మరోసారి భీకర దాడులు చేసింది. ఈ దాడుల్లో గడిచిన 24 గంటల వ్యవధిలోనే 2

# ఇస్రో, ఈసా మధ్య ఒప్పందం

మొదటిపేజీ తరువాయి మానవ అన్వేషణ, పరిశోధనల్లో సహకరిస్తాయని ఇస్రో ప్రకటనలో పేర్కొంది. వ్యోమగామి శిక్షణ, ప్రయోగాలు, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం లో ఈసా సౌకర్యాల వినియోగం, మానవ, బయోమెడికల్ పరిశోధన ప్రయోగాల అమలు, అలాగే విద్య, ప్రజా అవగాహన కార్యకలాపాలు కలిసి పనిచేస్తాయని ఇస్రో తెలిపింది.

ఆక్సియం-4 మిషన్‌లో ఇస్రో గగన్‌యాన్, ఈసా వ్యోమగాములు ఉన్నారని ప్రకటనలో పేర్కొంది. ఈ మిషన్‌లో భారత శాస్త్రవేత్తలు చేసిన కొన్ని ఆవిష్కరణలను అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉపయోగిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఇస్రో మానవ సహిత స్పేస్ ఫ్లైట్‌కి రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసిందని సోమనాథ్ అన్నారు. భారత్ తన స్వదేశీ అంతరిక్ష కేంద్రంని సైతం నిర్మించనున్నది. ఈసాతో సహకారానికి కొత్త మార్గాలను తెరవనున్నది. ఇంతులో ఈసా చీఫ్ ఈ ఒప్పందాన్ని రెండు ఏజెన్సీలకు చాలా ముఖ్యమైనదని అభివర్ణించారు. ఈ ఒప్పందం రెండింటి మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆయన అన్నారు. ఆక్సియం-4 మిషన్ కోసం ఉమ్మడి పని పురోగతిపై ఇస్రో, ఈసా చీఫ్‌లు కూడా సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మానవ అంతరిక్ష కార్యకలాపాల రంగంలో నిరంతర సహకారాన్ని కొనసాగించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

# హుండీలో పడిన ఐఫోన్

చేరినవన్నీ దేవుడికి చెందు తాయని, దేవుడి ఆస్తిగా పరిగణిస్తామని ఆలయ అధికారులు పేర్కొన్నారు. తమిళనాడులోని తిరుపో రూర్‌లో ఈ సంఘటన జరిగింది. దినేశ్ అనే భక్తుడు అక్కడి కందస్వామి ఆలయాన్ని దర్శించాడు. ఆ గుడిలోని హుండీలో డబ్బులు వేస్తుండగా అతడి చేతిలోని ఐఫోన్ జారి అందులో పడింది. కాగా, ఆందోళన చెందిన దినేశ్, ఆలయ అధికారులను సంప్రదించాడు. పొరపాటున దేవుడి హుండీలో తన ఐఫోన్ పడిన విషయం చెప్పాడు. దానిని తిరిగి ఇవ్వాలని కోరాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆలయ అధికారులు ఆ హుండీని తెరిచారు. అందులో ఐఫోన్ ఉన్నట్లు గుర్తించారు. దినేశ్‌కు ఈ విషయం తెలిపారు. అయితే హుండీలో పడిన ఆ ఐఫోన్ దేవుడి ఆస్తి అవుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో దానిని తిరిగి ఇవ్వలేమని అన్నారు. కానీ ఐఫోన్‌లోని డేటాను తీసుకునేందుకు అనుమతిస్తామని వెల్లడించారు. అయితే తన ఐఫోన్ తనకు తిరిగి ఇవ్వాలని దినేశ్ పట్టుబట్టాడు. మరోవైపు ఆ రాష్ట్ర మంత్రి పీకే శేఖర్‌బాబు దృష్టికి ఇది వెళ్లింది. ఆయన కూడా ఆలయ అధికారుల నిర్ణయాన్ని సమర్థించారు. 'దేవుడి హుండీలో జమ అయినది ఏదైనా, పొరపాటుగా జరిగినప్పటికీ అది దేవుడి ఖాతాలోకి వెళ్తుంది. భక్తులకు తిరిగి ఇచ్చేందుకు నిబంధనలు అంగీకరించవు' అని అన్నారు. అయితే ఆ శాఖ అధికారులతో చర్చిస్తానని, ఆ భక్తుడికి నష్టపరిహారం అందించే అంశాన్ని పరిశీలిస్తామని ఆయన తెలిపారు.

# కోర్టు బయట వ్యక్తిని నరికి చంపిన గ్యాంగ్

మొదటిపేజీ తరువాయి దిన ఒక వ్యక్తిని పోలీసులు, లాయర్లు పట్టుకున్నారు. కారును వెంబడించిన పోలీసులు పారిపోతున్న ఆ గ్యాంగ్‌కు చెందిన మిగతా వ్యక్తులను కూడా అరెస్ట్ చేశారు. తమిళనాడులోని తిరునెల్వేలి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మహిళ హత్య కేసులో నిందితుడైన 25 ఏళ్ల మాయండి శుక్రవారం కేసు విచారణ కోసం కోర్టు వద్దకు చేరుకున్నాడు. కోర్టు కాంప్లెక్స్‌కు ఎదురుగా ఉన్న రెస్టారెంట్ వద్ద అతడు ఉండగా ఒక గ్యాంగ్ దాడి చేసింది. దీంతో తప్పించుకునేందుకు మాయండి కోర్టు వైపు పరుగెత్తాడు. వెంబడించిన ఆ గ్యాంగ్ సభ్యులు కోర్టు బయట కోడవళ్లతో నరికి అతడ్ని హత్య చేశారు. కాగా, ఈ సంఘటన చూసి కోర్టు కాంప్లెక్స్ వద్ద ఉన్న వారు షాక్ అయ్యారు. అప్రమత్తమైన పోలీసులు, లాయర్లు ఆ గ్యాంగ్‌కు చెందిన ఒక వ్యక్తిని పట్టుకున్నారు. మిగతా గ్యాంగ్ సభ్యులు కారులో పారిపోతుండగా పోలీసులు వెంబడించి అడ్డుకున్నారు. మరో నలుగురిని అరెస్ట్ చేశారు. మరోవైపు 2023 ఆగస్ట్‌లో ఎస్సీ పంచాయతీ వార్డు సభ్యురాలు ఎన్ రాజమణి హత్యకేసులో మాయండి ఒక నిందితుడని పోలీస్ అధికారి తెలిపారు. దీంతో ఆమె హత్యకు ప్రతీకారంగా ఆ గ్యాంగ్ అతడ్ని హత్య చేసిందని చెప్పారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# గాజాపై ఇజ్రాయెల్ సైన్యం దాడులు

మొదటిపేజీ తరువాయి 77 మంది



పాలస్తీనియన్‌లు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దాంతో ఇప్పటివరకు ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన పాలస్తీనియన్‌ల సంఖ్య 45,206కు పెరిగింది. ఇదిలావుంటే శుక్రవారం సాయంత్రం వెస్ట్ బ్యాంకు ఏరియాలో ఇజ్రాయెల్ దళాలు 25 మందిని అరెస్ట్ చేశాయి. వారిలో ఇద్దరు చిన్నారులు, ఒక ఖైదీ ఉన్నారని ఖైదీల గ్రూప్ తెలిపింది.

# అసెంబ్లీలో ప్రభుత్వం ఆమోదించిన కీలక బిల్లులు

మొదటిపేజీ తరువాయి అధికార, ప్రతిపక్షాల మధ్య వాడీ వేడీగా చర్చలు జరిగాయి. ఒకనొక సమయంలో శాసనసభలో యుద్ధవాతావరణమే నెలకొంది. కేటీఆర్‌పై కేసు నమోదు చేసిన రోజున.. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రచ్చ రచ్చ చేశారు. ఇక అసెంబ్లీ సమావేశాల చివరి రోజున.. అల్లు అర్జున్ అరెస్ట్, పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందిన అంశాలపై హాట్ డిస్కషన్ నడిచింది.

– ఎనిమిది బిల్లులకు ఆమోదం..

తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో నాలుగు అంశాలపై లఘు చర్చ జరిగింది. అలాగే 8 బిల్లులకు అసెంబ్లీ ఆమోద ముద్ర వేసింది. భూ భారతి 2024, పంచాయితీ రాజ్ చట్ట సవరణ బిల్లు, మున్సిపల్ చట్ట సవరణ బిల్లు, తెలంగాణ యూనివర్సిటీస్ చట్ట సవరణ బిల్లు, యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ చట్ట సవరణ బిల్లు, గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ సవరణ బిల్లు, తెలంగాణ పేమెంట్స్ ఆఫ్ శాలరీస్ అండ్ పెన్షన్ అండ్ రిమూవల్ ఆఫ్ డిస్ క్వాలిఫికేషన్ సవరణ బిల్లు, జీహెచ్ఎంసీ సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఇక అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర అప్పులపై లఘు చర్చ జరిగింది. రాష్ట్ర అప్పులపైనా లఘు చర్చ నిర్వహించారు. టూరిజం పాలసీ, గుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై చర్చించారు. సభలో ఔటర్ రింగ్ రోడ్డు లీజ్‌పై సిట్ విచారణకు ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి.

# షూటింగ్‌లకు ఏపీకి రండి

మొదటిపేజీ తరువాయి పరామర్శించలేదని ఆరోపించారు. ఒక్క రోజు హీరో జైలుకు వెళ్లి వస్తేనే.. సినిమావారంతా ఇంటికి పరామర్శలకు క్యూ కట్టారని.. టాలీవుడ్ ప్రముఖులపై మండిపడ్డారు. ప్రజల రక్షణ తమ బాధ్యత అంటూనే బాధ్యతరహితంగా ప్రవర్తించే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదంటూ సినీ ఇండస్ట్రీని ఘాటుగానే హెచ్చరించారు. కాగా ఏపీలోని అల్లూరి జిల్లా అనంతగిరి మండలం గిరిజన ప్రాంతాల్లో పర్యటిస్తున్న పవన్‌కల్యాణ్ సినీ రంగంపై మాట్లాడారు. గిరిజన ప్రాంతాల్లో చాలా సుందరమైన ప్రదేశాలున్నాయని, సినిమా పరిశ్రమ ఇక్కడికి వచ్చి సినిమా షూటింగ్‌లు చేయాలని సూచించారు. విదేశాల్లో ఉండే అందమైన ప్రదేశాలు గిరిజన, పల్లె ప్రాంతాల్లోనూ ఉంటాయని తెలిపారు. ఇటువంటి స్థలాల్లో షూటింగ్‌లు చేస్తే గిరిజనులకు ఉపాధి లభిస్తుందని అన్నారు.

# శ్రీతేజ్ కుటుంబానికి రూ.25 లక్షల చెక్కు

మొదటిపేజీ తరువాయి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును శ్రీతేజ్ తండ్రికి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. "ఇకపై తెలంగాణలో బెన్‌ఫిట్ షోలు ఉండవు. అవేమైన దేశభక్తి, తెలంగాణ చరిత్రకి సంబంధించిన సినిమాలా?. మేసేజ్ ఓరియెంటెడ్ సినిమాల విషయం వేరు. పుష్ప-2 నేనూ చూశా. ఇకపై చారిత్రక, తెలంగాణ సినిమాలు తప్ప తెలుగు సినిమాలు చూడను. మూడు గంటల సినిమా సమయంలో చాల పనులు చేసుకోవచ్చు. మేము కూడా క్షమాపణ చెప్తున్నాం. సినిమాలతో యువత చెడిపోతోంది. సినిమా హీరోలు నిబంధనల ప్రకారం నడుచుకోవాలి. పోలీసులు పర్మిషన్లు ఇవ్వకపోతే సినిమా వాళ్లు బయటకి వెళ్లొద్దు. షోలు చేయడానికి బయటకి వచ్చి ఓపెన్ టాప్ కార్లలో తిరగొద్దు. ఇంకోసారి ఇలాంటి చర్యలు రిపీట్ కావొద్దు. సినిమా ఇండస్ట్రీని ప్రోత్సహిస్తాం. అందరూ హీరోలు, ప్రొడ్యూసర్స్ సహకరించాలని" చెప్పారు. ఈ నేపథ్యంలో శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి మంత్రి కోమటిరెడ్డి వివరాలు తెలుసుకున్నారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగానే ఉందని వైద్యులు మంత్రికి చెప్పారు. మెదడు, ఊపిరితిత్తులకు గాలి అందడం లేదని వెల్లడించారు. దీంతో శ్రీతేజ్‌కి ట్రైకస్టమీ చేసిన మంత్రికి వైద్యులు తెలిపారు.

# రామ్‌గోపాల్ వర్మకు షాక్

## – 15 రోజుల్లోపు వడ్డీతో సహా కట్టాలంటూ లీగల్ నోటీసులు

తొలిఅడుగు, అమరావతి : దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు ఏపీ ఫైబర్ నెట్ షాక్ ఇచ్చింది. రామ్‌గోపాల్ వర్మ దర్శకత్వం వహించిన వ్యూహం సినిమాకు లీగల్ నోటీసులు పంపింది. ఏపీ ఫైబర్ నెట్.. వ్యూహం సినిమాకు రూ.2.15 కోట్లు ఒప్పందం చేసుకుని..1.15 కోట్లు చెల్లించారని ఫైబర్ నెట్ తెలిపింది. వ్యూస్ ప్రకారం డబ్బులు చెల్లించేలా గతంలో ఒప్పందం చేసుకున్నట్లు వెల్లడించింది. అయితే వ్యూహం సినిమాకు కేవలం 1863 వ్యూస్ మాత్రమే ఉన్నాయన్న ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్.. ఈ లెక్కన ఒక్కో వ్యూకు రూ.11 వేలు చొప్పున చెల్లించారని పేర్కొంది. వ్యూహం సినిమాకు వ్యూస్ లేకున్నా ఫైబర్ నెట్ నుంచి కోటీ 15 లక్షల వరకూ అనుచిత లబ్ధి పొందారని.. దీనిపై వివరణ కోరుతూ వ్యూహం సినిమాకు లీగల్ నోటీస్ ఇచ్చినట్లు ఏపీ ఫైబర్ నెట్ ఓ ప్రకటనలో తెలిపింది.

మరోవైపు ఈ విషయమై ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ ఛైర్మన్ జీవీ రెడ్డి ఇటీవల విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఏపీ ఫైబర్‌నెట్ ద్వారా వ్యూహం సినిమా చూసినందుకు ఒక్కో వ్యూకు రూ.11 వేలు చెల్లించారన్న జీవీ రెడ్డి.. మొత్తం రూ.2.10 కోట్లు ఫైబర్‌నెట్ బ్యాంకు అకౌంట్ నుంచి ఆర్జీవీ ఆర్వీ సంస్థ బ్యాంకు ఖాతాలోకి వెళ్లాయని ఆరోపించారు.

# ప్రజల ప్రాణాలు పోతుంటే ఊరుకోం..

రకమైన మానవత్వం!?" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలదీశారు. కనీసం వారిని పరామర్శించాలన్న మానవత్వం కూడా సినిమా పరిశ్రమకు లేదా!? అని ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలు పోయే సంఘటనలు జరుగుతాయంటే సినీ పరిశ్రమకు ప్రత్యేక రాయితీలు కల్పించబోమని హెచ్చరించారు. ప్రజలను ఇబ్బంది పెట్టే వారిని తమ సర్కారు వదిలిపెట్టబోదని తేల్చి చెప్పారు. సం?ధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అసలు ఏం జరిగిందో ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని ఎంఐఎం నేత అక్బరుద్దీన్ కోరారు. దాంతో, సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. ఈ ఘటనపై విపక్షాలు, సినీ ఇండస్ట్రీ వ్యవహరించిన తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఈనెల 4న పుష్ప-2 సినిమా విడుదలవుతుందని, ఆ రోజు చిత్ర యూనిట్ సభ్యులు, హీరో, హీరోయిన్ వస్తున్నారని, బందోబస్తు కావాలంటూ ఈనెల 2న సంధ్య థియేటర్ యాజమాన్యం చిక్కడపల్లి పోలీసు స్టేషన్లో దరఖాస్తు పెట్టుకుంది. దాంతో, ఆ థియేటర్ పరిసరాల్లో పది వరకు సినిమా హాళు ,, రెస్టారెంట్లు ఉన్నాయని, ఎంట్రీ, ఎగ్జిట్ ఒక్కటేనని, సెలబ్రిటీలు వస్తే జనాన్ని అదుపు చేయడం కష్టమని, బందోబస్తు ఇవ్వడం కుదరదని మూడో తేదీనే చిక్కడపల్లి పోలీసులు రాతపూర్వకంగా జవాబిచ్చారు. దరఖాస్తును తిరస్కరిస్తున్నట్లు అందులో చెప్పారు. పోలీసులు అనుమతి ఇవ్వకపోయినా పుష్ప సినిమా హీరో థియేటర్‌కు వెళ్లారు.

కేవలం సినిమా చూసి వెళ్లిపోతే అభ్యంతరం ఉండేది కాదు. కానీ, ఆర్టీసీ క్రాస్ రోడ్ నుంచే కారు రూఫ్ టాప్ ఓపెన్ చేసి రోడ్ షో చేసుకుంటూ వెళ్లారు. దీంతో, పక్కన ఉన్న అన్ని థియేటర్ల నుంచి అభిమానులు ఒక్కసారిగా థియేటర్ వైపు వచ్చారు. హీరో కారు థియేటర్ లోపలికి పంపేందుకు గేట్లు తెరిచారు. దాంతో ఆయన్ను చూసేందుకు అభిమానులంతా ఒక్కసారిగా లోపలికి తోసుకుంటూ వచ్చారు.

# కోటి రూపాయులు విలువ చేసే నిషేధిత డ్రగ్స్ ను స్వాధీనం



తొలిఅడుగు, పటాన్ చేరు: పఠాన్ చేరు పోలీసు కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రూపేష్ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీ శ్రీ చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ హైదరాబాద్లో డ్రగ్స్ విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న డ్రగ్స్ ముఠాను అరెస్టు చేసి కోటి రూపాయల విలువైన వెయ్యి గ్రాముల ఎం డి ఎం ఏ డ్రగ్స్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ సాయంత్రం ఐదు గంటల సమయంలో స్థానిక పోలీసులకు, తెలంగాణ ఏంటి నార్కోటిక్స్ బ్యూరో కు అందిన నమ్మదగిన సమాచారం మేరకు.. పటాన్చెరు మండల పరిధిలోని ఇస్నాపూర్ జాతీయ రహదారి సమీపంలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తుండగా.. అదుపులోకి తీసుకొని విచారించడం జరిగిందని తెలిపారు.

విచారణలో..మహారాష్ట్ర రాజధాని ముంబైకి చెందిన అబ్దుల్ హమీద్ షేక్, ముఖేష్ దూబే అనే ఇద్దరు వ్యక్తులు.. నూతన సంవత్సర వేడుకల కోసం హైదరాబాద్ లోని కస్టమర్లకు విక్రయించేందుకు హైదరాబాద్ చెందిన షేక్ అమీర్ అనే వ్యక్తి కోసం వెయ్యి గ్రాముల నిషేధిత నిషేధిత డ్రగ్స్ ను తీసుకొని వచ్చినట్లు తెలిపారు. దీనిని ఢిల్లీలో ఉంటున్న జెమ్మీ, జిన్ని అనే ఇద్దరు నైజీరియన్ల వద్ద కొనుగోలు చేసినట్లు నిందితులు తెలిపారు. ఢిల్లీలో గ్రాముకి వేయి రూపాయలకు కొనుగోలు చేసి.. హైదరాబాదులో 4 వేల నుండి 5 వేల రూపాయలకు విక్రయిస్తున్నారని తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ తయారు, రవాణా, విక్రయిస్తున్న సమాచారం తెలిస్తే వెంటనే జిల్లా నార్కోటిక్ బ్యూరో (8712656777) నెంబర్కు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.

అనంతరం నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీ శ్రీ చైతన్య మాట్లాడుతూ నిషేధిత డ్రగ్స్ తయారుచేయడం, రవాణా, మరియు విక్రయించడం చట్టరీత్యా నేరం అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిషేధిత డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుట్టున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే పలువురిని నేరస్థులను అదుపులోకి తీసుకొని నాలుగున్నర కేజీల వివిధ రకాల నిషేధిత డ్రగ్స్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. డ్రగ్స్ కలిగివున్న, రవాణా చేసినా, విక్రయాలు జరిపినా చట్ట రీత్యా నేరమని తెలిపారు. ఈ విషయంలో సమాచారం ఉంటే మాకు పోలీస్ శాఖలకు సమాచారం అందించి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీ చైతన్య, డీఎస్పీలు శ్రీధర్, రవీందర్ రెడ్డి, సీతారాం, సిఐలు వినాయక్ రెడ్డి, రమేష్ రెడ్డి , రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం



తొలి అడుగు, టేక్మాల్, డిసెంబర్ 21: ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని ఆదర్శ యువజన సంఘం కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు టేక్మాల్ మండల కేంద్రములో శనివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... నవ భారత నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం గురించి ప్రస్తావించిన అమిత్ షా తీరు తన మనువాద దృక్పథాన్ని బయట పెట్టారని వారు పేర్కొన్నారు. భారత రాజ్యాంగానికి మొదటి విలన్గా బీజేపీ అయితే, రెండవ విలన్ అగ్ర వర్ణ, ఆధిపత్యంలో అనేక పర్యాల మధ్య డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు, భారత రాజ్యాంగానికి బద్ద శత్రువులని పేర్కొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా అంబేద్కర్ పేరును అవమానిస్తూ పార్లమెంట్ లో మాట్లాడడం భారతదేశ ప్రజలను అవమానించడమేనని. కేంద్ర హోం మంత్రి మాటల్లో అహంకార పూరిత నిచ్చెన మెట్ల వర్ణ వ్యవస్థ వ్యంగం ధ్వనిస్తుందన్నారు. అమిత్షా యావత్ భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, నాయకులు, పాపయ్య, నాయికోటీ భాస్కర్ , చింతా రవి,యంఏ సలీం, గోవింద చారి, అవినాష్ కుమార్ సాయిబాబా, ఆదర్శ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రోళ్ల శేషు, యువజన సంఘం నాయకులు దుర్గష్ అనిల్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ అమ్మ ఫౌండేషన్



జనగామ, డిసెంబర్ 21 తొలిఅడుగు న్యూస్ దిన పత్రిక : చలి తీవ్రత దృశ్య జనగామ పట్టణంలో నీలువ నీడలే నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ అమ్మ ఫౌండేషన్కు అందించిన నెల్లుట్ల నరసింహారావు సార్ కుమారుడు ప్రీతం మానవత దృక్పథంతో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరాశ్రయులకు దుపట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మైపాల్ ముదిరాజు అమ్మ ఫౌండేషన్ బొట్ల సాయి బింగి నరసింహులు మద్దెల కార్తీక్ లకన్ సింగ్,మహమ్మద్ ఆఫ్రోజ్,మహమ్మద్ యాకూబ్, నిరాశ్రయులకు అనాధలకు చెద్దర్లు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

# ధ్యానంతో మానసిక ఆరోగ్యం



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 21 : తీవ్రమైన ఒత్తిడి.. ఆందోళనలు, ఉరుకుల పరుగుల నేటి జీవనం విధానంలో ధ్యానం చేయడం వల్ల మానసిక ఆరోగ్యం కలుగుతుందని హరే రామ హరే హరే కృష్ణ ఇస్కాన్ ఫౌండేషన్ ప్రతినిధి రంగతేర్థ దాస్ ప్రభూజీ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో అది యోగి పరమేశ్వర ఫౌండేషన్, హార్ట్ ఫుల్ నెస్ సంస్థల ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగతేర్థ దాస్ ప్రభుజీ, అది యోగి పరమేశ్వర ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రభుదాస్, ప్రధాన యోగా శిక్షకులు బొజ్జ ఆశోక్, పెద్ది మనోహర్ లు ముందుగా యోగ, సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, ధ్యానం చేయించారు. అనంతరం ధ్యానం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలకు ధ్యానం ద్వారా పరిష్కారం లభించడంతో పాటు ప్రశాంతత లభిస్తుందని శిక్షకులు పేర్కొన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ హిందు ధర్మ పరిరక్షణ లో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో యోగ శిక్షకులు ఎలిగెటి కృష్ణ మూర్తి, బట్టు రాజేంద్ర ప్రసాద్, బయ్యారం సురేశ్, అభ్యాసకులు జూలూరి రవికుమార్, బుర్గోజు శ్రీహరి, తిప్పర్తి భాస్కర్, కడవేర్గు రమేష్, బల్ల భాస్కర్, సామల నాగరాజు, వీరమల్లు భాస్కర్, దేవేందర్, దూస శివకుమార్, రాము, లక్ష్మీ నారాయణ, లావణ్య రెడ్డి, దూస లావణ్య, సూరం పద్మజ, మార్క గీత దేవి, వాణిశ్రీ, బొజ్జ గీత, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఎనర్జీ కంజర్వేషన్ లో సిల్వర్ కేటగిరీ అవార్డును అందుకున్న ఎన్.టి.పి.సి సింహాద్రి




తొలి అడుగు పరవాడ డిసెంబర్ 21 : ఎన్టీపీసీ సింహాద్రికి ప్రతిష్టాత్మక రజత కేటగిరీ అవార్డు లభించింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ (ఎ. పి.ఎస్.ఈ. సి.ఎం) ఎనర్జీ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాని ఆదర్శప్రాయమైన విజయాల కోసం థర్మల్ పవర్ ప్లాంట్ లోపల శక్తి సంరక్షణ కై మరియు శక్తి సామర్థ్యం 2024 సంవత్సరానికి సంబంధించిన రంగంగా గుర్తించింది. ఈ యొక్క అవార్డ్ ను ఎన్.టి.పి.సి సింహాద్రి తరపున నవీన్ కిషోర్ ఎ.జి.ఎం (ఈ.ఈ.ఎం.జి) అవార్డును ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన ఇంధన కార్యదర్శి కె. విజయానంద్ ఐ.ఏ.ఎస్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ ఘనత ఎన్.టి.పి.సి సింహాద్రికి స్థిరత్వం పట్ల ఉన్న తిరుగులేని నిబద్ధతను ప్రతిబింబిస్తు శక్తి పద్ధతులు మరియు కార్యాచరణ శ్రేష్ఠత, దాని కీర్తిని మరింత పటిష్టం చేస్తూ శక్తి సామర్థ్య కార్యక్రమాలలో అగ్రగామిగా నిలుస్తోంది అన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన యూత్ కాంగ్రెస్ నాయకులు

తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 21 : సిద్దిపేట మున్సిపాలిటీ రెండవ వార్డు నర్సాపురంలో వార్డ్ ఇంచార్జ్ రాజేందర్, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి అలాగే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వంట చేసే వాళ్లకు విద్యార్థులకు సరైన భోజనం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మెనూను క్రమం తప్పకుండా అందించాలని విద్యార్థుల నైపుణ్యాలను వెలికి తీసే విధంగా వారంలో ఒకసారి ఆటల పోటీలు నిర్వహించాలన్నారు. పాఠశాల ఎల్లప్పుడు శుభ్రంగా ఉండాలని ఉపాధ్యాయులకు సూచిస్తూ సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ఎర్రబోలు రాజిరెడ్డి, ఓ బి సి సెల్ జిల్లా సెక్రెటరీ జోంగోని శ్రీనివాస్ గౌడ్, వార్డ్ అధ్యక్షులు నాయిని సాయిమల్లు, ఉపాధ్యక్షులు బండారి కనకరాజు, రాజమణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోత్కూరి శ్రీనివాస్, రవి,కనకయ్య,యాదగిరి, బాల కిషన్, కమిటీ సభ్యులు బండారి లింగం భవాని పాల్గొన్నారు.



# డ్రైనేజి పనులను నాణ్యతగా నిర్మించాలి

- మున్సిపాలిటీ చైర్మన్ ఎడ్మ సత్యం

తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 21 : కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్మన్ అయిన నాటి నుండి కల్వకుర్తి పట్టణ అభివృద్ధి ధ్యేయంగా ఎంతో శ్రమిస్తున్న మున్సిపల్ చైర్మన్ యడ్మ సత్యం శనివారం కల్వకుర్తి పట్టణంలోని 7వ వార్డులో డ్రైనేజీ పనుల లోని నాణ్యతను పర్యవేక్షించడం జరిగింది. అనంతరం మున్సిపాలిటీ కార్మికుడు పోలే నిరంజన్ కొన్ని రోజుల క్రితం ప్రమాదానికి గురి కావడంతో వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య క్షేమాలను తెలుసుకోవడం జరిగింది. అనంతరం చాకలి పవన్ అమ్మ మరణించిన విషయం తెలుసుకొని వారి యొక్క ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఓదార్చారు మున్సిపల్ యడ్మ సత్యం గారి వెంట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షాహెద్ ,కనుక సత్యనారాయణ సయ్యద్ సాదిక్, పంబళ్ల చంద్రశేఖర్, చింత రవి, బండి నారాయణమూర్తి, గోపాల్ ఎడ్ల నరేష్, సామ బాలకృష్ణ, ఎడ్ల శివ, రుద్రాక్ష ఆంజనేయులు , కాలనీవాసులు పాల్గొన్నారు.




# ధర్మారం ఆదర్శ పాఠశాలలో పేరెంట్స్, టీచర్స్ మీటింగ్

తొలి అడుగు, పెద్దపెల్లి జిల్లా ధర్మారం, డిసెంబర్ 21 : ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో శనివారం రోజున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ తెలిపారు. ఈ మీటింగ్ లో పాఠశాలకు సంబంధించిన అభివృద్ధి పనులు విద్యార్థుల యొక్క హాజరు శాతం పదవ తరగతి, ఇంటర్ చదువుతున్న విద్యార్థుల విషయంలో మార్కుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని తల్లిదండ్రులకు సూచించారు. పాఠశాల లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం విషయం లో ప్రత్యేక జాగ్రత్తలు, విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసెస్ విద్యార్థుల క్రమశిక్షణ హెయిర్ స్టైల్, స్కూల్ యూనిఫాం గురించి, పాఠశాలలో నిర్వహించే ఫుడ్ ఫెస్టివల్ గూర్చి విద్యార్థుల ,పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు తల్లిదండ్రులకు తో ప్రిన్సిపాల్ గారు వివరించారు. ప్రిన్సిపాల్ వివరణలకు నిర్వహించే కార్యక్రమాలకు తల్లితండ్రుల నుండి విశేష స్పందన రావటం, పాఠశాల అభివృద్ధి లో తోడు ఉంటామని పలువురు తల్లి తండ్రులు తమ అభిప్రాయాలను సభాముఖంగా వెల్లడించారు. అదేవిధంగా డిసెంబర్ 22 జాతీయ మ్యాథమెటిక్స్ డే సందర్భంగా పాఠశాలలో ముందస్తు గణిత శాస్త్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా, గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజం ఆవిష్కరణల గురించి విద్యార్థులు తయారుచేసిన మ్యాథ్స్ ఎగ్జిబిషన్స్ , రంగోలి కాంపిటీషన్ తల్లితండ్రులను ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ గణిత శాస్త్ర ఉపాధ్యాయులు ప్రదీప్ కుమార్ రాజేందర్, మమత తల్లిదండ్రులు పాల్గొన్నారు




# ఆధ్యాత్మికంగా మార్మోగిన కడ్తాల, ముద్విన్ గ్రామాలు:

తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 21 : కడ్తాల మండలంలోని ముద్విన్, కడ్తాల గ్రామాలు ఆధ్యాత్మికత శోభను సంతరించుకున్నాయి. ముద్విన్ గ్రామంలో ఉన్న హనుమాన్ దేవాలయంలో డిసిసిబి డైరెక్టర్ కడ్తాల మాజీ జెడ్పిటిసి జరుపుల దశరథ్ నాయకులు కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా కడ్తాల్ గ్రామంలో జరిగిన అయ్యప్ప స్వామి ఇరుముడి మహా పూజలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. రెండు గ్రామాలు అయ్యప్ప, హనుమాన్ నామస్మరణతో మార్మోగాయి.. అనంతరం గంప వెంకటేష్ గుప్తా, జరుపుల దశరథ్ నాయక్ అన్న ప్రసాదం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కడ్తాల మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు జోగు వీరయ్య, నాయకులు శివగారి నరసింహ, గురుస్వామి, గుడ్ల సురేష్, గురు స్వామి బుడ్డోని శ్రీకాంత్ స్వామి, కోటిగాని భరత్ కన్య స్వామి, కంబాలపల్లి అంజి, కోటిగాని అశోక్, బుడోని నరసింహ, రవి పెంటయ్య, సోషల్ మీడియా కన్వీనర్ అంజి, కొప్పు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఐకెపి ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ..

- మొక్కలు నాటుతున్న సీసీ జనాబాయ్ సి ఏ సంజీవరెడ్డి

తొలిఅడుగు, టేక్మాల్ 21, డిసెంబర్ 21 : మెదక్ జిల్లా టేక్మాల్ మండల్ పరిధిలోని ఏలుపేట్ గ్రామపంచాయతీ లో నా మొక్క నా బాధ్యత కార్యక్రమంలో భాగంగా మహిళలకు మామిడి మొక్కలు ఇవ్వడం జరిగింది. నా మొక్క నా బాధ్యత మరియు ఇన్స్యూరెన్స్ గురించి మీటింగ్ పెట్టి చెప్పడం జరిగింది. గ్రూప్ సభ్యులకు మామిడి మొక్కలు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏ పి యం రామకృష్ణ సార్, సిసి జానబాయి సిసి ఇందిర, సిఏ సంజీవరెడ్డి, ఓబి లు, గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.



# తెలంగాణ సీపీపీ కన్వీనర్‌గా మల్లు రవి

తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 21 : తెలంగాణ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ(సీపీపీ) కన్వీనర్‌గా సీనియర్ ఎంపీ మల్లు రవిని ఆ పార్టీ అధినాయకత్వం నియమించింది. తెలంగాణతో పాటు మరికొన్ని రాష్ట్రాలకు కూడా సీపీపీ కన్వీనర్లను నియమించారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి, ఎంపీ అమర్ సింగ్ శుక్రవారం పేర్లను ప్రకటించారు. కేరళ, లక్షద్వీప్ కన్వీనర్‌గా ఆంటోనీ, తమిళనాడు, పుదుచ్చేరికి జోతిమణి, కర్ణాటకకు చంద్రశేఖర్, మహారాష్ట్ర, గోవాకు ప్రణీతి శింदే, రాజస్థాన్, గుజరాత్‌కు బ్రిజేంద్ర, హరియాణాకు వరుణ్ చౌదరి, పంజాబ్, చండీగఢ్ జమ్మూకశ్మీర్‌కు గుర్జీత్ సింగ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌కు ఇమ్రాన్ మసూద్, జార?ండ్, ఛత్తీసగఢ్, బిహార్, ఒడిశా, పశ్చిమ బెంగాల్‌కు సుఖ్‌దేవ్ భగత్, అసోం, మేఘాలయ, మణిపూర్, నాగాలాండ్‌కు రకిబుల్ హుస్సేన్‌లను సీపీపీ కన్వీనర్లుగా నియమించారు.



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# ఇందిరమ్మ గృహాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందా వారి ఇండ్ల నుంచి ఇస్తున్నారా..!

**బి ఆర్ ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు డా. పత్యనాయక్**



తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 21 : ఆమనగల్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పత్య నాయక్ ప్రభుత్వాన్ని అడగడం జరిగింది. శనివారం అమంగల్ పట్టణంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగింది. ప్రజల చేత ఎన్నుకున్న మాజీ స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు వారిని పక్కన పెట్టి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అధికారులు ఇల్లు ఇల్లు తిరిగి సర్వే చేయడం ఎంతవరకు కరెక్ట్ కాంగ్రెస్ పార్టీ నుండి నిధులు ఇస్తున్నారా రాష్ట్ర ఖజానా నుంచి నిధులు ఇస్తున్నారా ముందు అధికారులు తేల్చాలి స్థానిక ఎన్నికలు పెట్టకుండా తాజా మాజీ స్థానిక ప్రజా ప్రతినిధులను పక్కనపెట్టి అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సర్వే చేయడం కరెక్టు కాదు మీకు చేతనైతే ఎన్నికలు పెట్టండి కాంగ్రెస్ పార్టీ నాయకులను స్థానిక ప్రజా ప్రతినిధులను చేయండి లేకపోతే అధికారులు బలి అయితరు తస్మాత్ జాగ్రత్త బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, మాజీ సర్పంచ్ సోనా శీను నాయక్, బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షులు వడ్డె. వెంకటేష్, ఏఎంసి మాజీ డైరెక్టర్ రమేష్ నాయక్,మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి వడ్డేమోని శివకుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కురుమ సంఘం అధ్యక్షుని ఎన్నిక



తొలి అడుగు, చిన్నకోడూరు, డిసెంబర్ 21 : చిన్నకోడూరు మండల కురుమ సంఘము అధ్యక్షులుగా రెండవసారి అక్కి సంతోష్ ని నియమించడం జరిగింది. ఉపాధ్యక్షులుగా కర్రె తిరుపతి ని ప్రధాన కార్యదర్శి కుండె తిరుపతి కార్యదర్శిగా యాద సంపత్ ని కోశాధికారి రాగుల రావి సలహాదారులుగా పేర్ని నరసింహులు కార్యవర్గ సభ్యులుగా సాయిల్ల వెంకటి ఎగుర్ల కొమురయ్య కన్నాపురం ఎల్లయ్య పిరెల్లి తిరుపతి గార్లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు ఎలుకపెల్లి మొండయ్య కురుమ సంఘం సభ్యులు గ్రామ శాఖ అధ్యక్షులు మండల నాయకులు పాల్గొన్నారు.

# తలకొండపల్లిలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం.



తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 21 : ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని అమిత్‌షా దిష్టిబొమ్మను తలకొండపల్లి మండల కేంద్రములో శనివారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..నవ భారత నిర్మాత అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం గురించి ప్రస్తావించిన అమిత్ షా తీరు తన మనువాద దృక్పథాన్ని బయట పెట్టారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగానికి మొదటి విలన్‌గా బీజేపీ ఐతే,రెండవ విలన్ అగ్ర వర్ణ, ఆధిపత్యం లో అనేక పర్యాల మధ్య అంబేద్కర్ కు, భారత రాజ్యాంగానికి బద్ధ శత్రువులని పేర్కొన్నారు.కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్ పేరును అవమానిస్తూ పార్లమెంట్ లో మాట్లాడడం భారత జాతి మొత్తాన్ని అవమానించడమేనీ%ా% కేంద్ర హెూం మంత్రి మాటల్లో అహంకార పూరిత నిచ్చెన మెట్ల వర్ణ వ్యవస్థ వ్యంగం ధ్వనిస్తుందన్నారు.అమిత్‌షా యావత్ భారత వానికి క్షమాపణలు చెప్పాలన్నారు. అంబేద్కర్ లేకపోతే హెూం మంత్రి అమిత్ షా, ఎక్కడ? కేంద్ర హెూంశాఖ మంత్రిగా, నువ్వు ఆ పదవిలో ఉన్నావంటే దానికి కారణం అంబేద్కర్ పెట్టిన భిక్షా అనీ అది గుర్తుపెట్టుకోన్నారు. ఇలాంటి మనువాద హంతకుల నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని సూచించారు. అమిత్షా మాటలను చూస్తుంటే ఆయనకు దళిత కులాల మీద వివక్ష కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నది. వివక్ష పోవాలనే అంబేద్కర్ పోరాటం చేసి ఆత్మగౌరవం కల్పించారు. అలాంటి అంబేద్కర్ పై అమిత్ షా ఇష్టమున్నట్లు మాట్లాడడం ఏమిటి.? అని ప్రశ్నించారు.రాజ్యాంగ ఫలాలు అందరికీ దక్కాలన్న అంబేద్కర్ నినాదాన్ని కించపరుస్తూ దేశ ప్రజల మనోభావాలు దెబ్బ తినేవిధంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షా కు మంత్రి పదవిలో కొనసాగే నైతిక హక్కు ఏమాత్రం లేదని,ఇప్పటికైనా ప్రధానమంత్రి మోడీ మేల్కొని, తక్షణమే అమిత్ షాను మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తుబ్బ చెన్నయ్య,అంబేద్కర్ పూలే జాతర కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు జి సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు డి శంకర్,రైతు సంఘం జిల్లా నాయకులు కానుగుల వెంకటయ్య, డీబీఎస్‌యూ జిల్లా కార్యదర్శి జి రమేష్, సిఐటియు ఆమనగల్ ఏరియా కన్వీనర్ జె పెంటయ్య,మాల మహానాడు సీనియర్ నాయకులు కె వెంకటయ్య, నాస్తిక సంఘం మండల అధ్యక్షులు అశ్వ బాలరాజ్, ఉపాధ్యక్షులు పెరుమల్ల నరసింహ, మండల నాయకులు చంద్రయ్య, ,కుమార్ ,గణేష్, మహేష్, డివైఎఫ్ఐ యువజన జిల్లా నాయకులు శివశంకర్ వివిధ గ్రామాల కార్మిక సంఘ నాయకులు తదితరులున్నారు.

# కల్వకుర్తి నియోజకవర్గంలో పలు కార్యక్రమలలో పాల్గొనున్నారు

**– బిఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ,**
**– టాస్క్ – సి .ఓ .ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి .**



తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 21 : వెల్దండ మండలం బైరాపూర్ గ్రామంలో సైదులు దేవుడు దర్గా కోసమై(రూ. 2.50 లక్షలతో)ఐక్యత ఫౌండేషన్ సహకారంతో నిర్మించిన రేకుల షెడ్ ప్రారంభోత్సవానికి హజరుకానున్నారు... ఉదయం10:00 గం.లకు కల్వకుర్తి మండలం ముకురాల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న చెన్నకేశవస్వామి గుడిని సందర్శించనున్నారు. మధ్యాహ్నం 12:00 గం.లకు కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామం ఇటీవల మరణించిన స్వర్గీయ మాజీ సర్పంచ్ కీ.శే.రుక్నోద్దిన్ కుటుంబానికి పరామర్శ.. మధ్యాహ్నం 01:30 గం.లకు వెల్దండ మండలం రాచూరు గ్రామం ఇటీవల అనారోగ్యంతో మరణించిన మెట్రో న్యూస్ రిపోర్టర్ కీ.శే.శ్రీరాములు గారి కుటుంబానికి పరామర్శ మధ్యాహ్నం 02:30 గం.లకు కడ్తల్ మండలం అన్వాస్ పల్లి మహేశ్వరమహా పిరమిడ్ లో జరిగే ధ్యాన మహాచక్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకానున్నారు.సాయంత్రం 05:00 గం.లకు.కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి మనుమడు మరియు మనవరాళ్ల నూతన వస్త్రాలంకరణ మహెూత్సవ కార్యక్రమానికి హజరుకానున్నారు.. వంగ అనంత రెడ్డి గార్డెన్స్,కర్మన్ ఘాట్,హైదరాబాద్ కు చేరుకొనున్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు లేబర్ కార్డుల పంపిణీ :



తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 21 : కడ్తల్ మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికులకు లేబర్ కార్డు చేపించడం జరిగింది. గూడూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.నిత్యం గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి నిత్యం ఎంతో ఆరోగ్యవంతంగా వారు సేవలను గుర్తించి వారు చేసే వృత్తిలో ఆరోగ్యపరమైన సమస్యలు గానీ ప్రమాదం జరిగిన వారికి ఇన్సూరెన్స్ ఉండాలని. ఇన్సూరెన్స్ చేయడం జరిగింది. వీరికి ఎన్నట్టు ఉండి వారికి మనోధర్యనిస్తూ. నేనున్నానంటూ ముందుకొచ్చిన కడ్తాల్ మాజీ ఎంపీటీసీ గూడూరు శ్రీనివాస్ రెడ్డి 28 మంది గ్రామ పంచాయతీ కార్మికులకు బీమా సౌకర్యం కల్పించడం జరిగింది ఈరోజు కడ్తాల్ మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి కడ్తాల్ మాజీ ఎంపిటిసి గూడూరు శ్రీనివాస్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కడ్తాల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్ వీరి చేతిలో మీదుగా లేబర్ కార్డ్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు జాంగిర్ బాబా మాజీ వార్డ్ నెంబర్ మంకీ శీను మల్లయ్య బుచ్చయ్య శ్రీశైలం కుమార్ గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 21 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని చంద్రధన గ్రామానికి చెందిన బైండ్ల మనీల– రమేష్ దంపతుల చిన్న కూతురు పెండ్లికి తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ %ఱ% తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా కుటుంబానికి సహాయము అందజేశారు. ఇట్టి విషయాన్ని చంద్రధన గ్రామ స్థానిక బిఆర్ఎస్ నాయకులు గ్రామ మాజీ ఉపసర్పంచ్ సొల్లు సుధాకర్ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి (క్వింటాల్) బియ్యం తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సొల్లు సుధాకర్ మాజీ సర్పంచులు బేగరి రాములు, గంజి శ్రీనివాసులు,బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మొక్తాల జంగయ్య గౌడ్, శ్యాంసుందర్ రెడ్డి, యాదవ సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు యాదయ్య, చెన్నయ్య,కటికెల మల్లేష్ యాదవ్, కటికెల శేఖర్ యాదవ్,వనం నరసింహ, పాలది రామయ్య,బంగరిగల్ల ప్రవీణ్ కుమార్, సొల్లు మల్లేష్, సొల్లు జగన్ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు :

– మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం



తొలిఅడుగు, ఆమనగల్, డిసెంబర్ 21 : ఆమనగల్ మున్సిపాలిటీలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం దశలవారీగా మంజూరు చేస్తుందని ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం తెలిపారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు నవ చైతన్య కాలనీలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏ ఒక్క పేదవారికి ఒక ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే ఇందిరమ్మ ఇళ్లతో పేదలకు లబ్ధి చేకూరుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ హేమలత కాంగ్రెస్ నాయకులు మల్లె పాకుల జగదీష్ జంతుక గిరి కర్నే రాజు జనార్ధన్ వార్డు మహిళలు కాంగ్రెస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాందుకుంటున్న టి డి పి సభ్యత్వ సమావేశం:




తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 21 : రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం నాగిళ్ల గ్రామంలో తెలంగాణ టి డి పి సభ్యత్వ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజలు సానుకూలంగా స్పందించి ప్రజలు నాయకులు సభ్యత్వం పొందారు. ఈ కార్యక్రమం లో టి డి పి సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి సూరమల్ల సతయ్య నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## యు టి ఫ్ మండల నూతన కమిటీ :




తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 21 : వెల్దండ మండల పరిధిలో నూతనంగా మండల శాఖ కమిటీ ని నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు చెన్నయ్య ఆధ్వర్యంలో సభ్యులను ఏనుకోవడం జరిగింది. మండల కమిటీ అధ్యక్షునిగా జి. శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా యన్. ఆనంద్ ను ఏనుకోవటం జరిగింది. ఎన్నికల నిర్వహణ అధికారిగా యు టి ఫ్ సీనియర్ నాయకులు లక్ష్మణ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ లో చేంద్రశేఖర్, అమర్ సింగ్, యాదగిరి, నాగభూషణం, రవి, వెంకటయ్య, మల్లికార్జున్, దాలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## క్రెడిట్ దెబ్బ.. బకాయిల చెల్లింపులు ఆలస్యమైతే కార్డుదారులకు వడ్డీ మోత!

న్యూఢిల్లీ, తొలిఅడుగు,: క్రెడిట్ కార్డుదారులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. చేతిలో చిల్లి గవ్వ లేకపోయిన క్రెడిట్ కార్డు ఉంటేచాలు ఇష్టంవచ్చినట్లు కొనుగోలు చేసి బిల్లులు ఎగవేసిన వారికి అత్యున్నత న్యాయస్థానం గట్టి షాకిచ్చింది. బకాయిలు చెల్లింపులు ఆలస్యమైతే ఇక మీ ఇష్టం వచ్చినట్లు వడ్డీరేట్ల మోత మోగించుకోవచ్చునని బ్యాంకులకు సుప్రీంకోర్టు అనుమతినిచ్చింది. బిల్లులు చెల్లించనివారిపై వడ్డీరేట్లు ఎంత విధించుకునేదానిపై బ్యాంకులదే తుది నిర్ణయమని కోర్టు స్పష్టంచేసింది. ఈ బకాయిలపై వడ్డీ పరిమితి ఉండాలన్న జాతీయ వినియోగదారుల పరిష్కార కమిషన్(ఎన్సీడీఆర్సీ) తీర్పును కోర్టు పక్కనపెట్టింది.

## నిర్లక్ష్యంగా వ్యవహరించిన మున్సిపల్ అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి

తొలిఅడుగు, జనగామ, డిసెంబర్ 21 : జనగామ:జనగామ పట్టణంలో సుందరీకరణ కోసం చేపట్టిన సెంటర్ డివైడర్ పనుల నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నాసిరకమైన సిమెంటు ఇసుకతో నిర్మాణం చేసిన కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసులు పెట్టి ఆ పనులు జరిగిన సమయంలో విధులు నిర్వహించిన మున్సిపల్ అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లి

సీపీఎం జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం వివిధ కూడలిలో సెంటర్ డివైడర్ల పనులు హనుమకొండ రోడ్డు సూర్యాపేట రోడ్డు సిద్దిపేట రోడ్డు హైదరాబాదు రోడ్డు డివైడర్లను సిపిఎం జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి %జూవీ% పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వాయించగా మోకు కనకారెడ్డి మాట్లాడుతూ జనగామ పట్టణంలో 20 కోట్లతో రూపాయలతో చేపట్టిన సెంటర్ లైటింగ్ డివైడర్ నిర్మాణం కోసం డబ్బులు రాగా ఎటువంటి నాణ్యత ప్రమాణాలు లేకుండా నిర్మించిన కాంట్రాక్టర్ దగ్గర డబ్బులు రికవరీ చేసి ఆ కాంట్రాక్టర్ను బ్లాక్ లిస్టులో పెట్టిన క్రిమినల్ కేసులు నమోదు చెయ్య అన్నారు.ఈ ఈ విషయం పనులు ప్రారంభించిన 2019 సంవత్సరంలోనే సిపిఎం నాణ్యతా ప్రమాణాలు పాటించట్లేదని పత్రికల ద్వారా అలాగే వివిధ ఆందోళన కార్యక్రమాల ద్వారా ప్రభుత్వానికి ఆనాటి జిల్లా అధికారులకు తెలియజేసిన అని తెలిపారు.ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన అధికారుల కమిషన్ల కోసం కాంట్రాక్టర్ సబ్ కాంట్రాక్టర్లకు ఇచ్చి పనులు చేయించడం వల్ల వారి కమిషన్లు వారు కమిషన్ల కోసం సిమెంటు నాణ్యత లేకుండా క్యూరింగ్ నీళ్లు కొట్టకుండా ఇష్టారాజ్యంగా పనులు చేపట్టి కొట్లాది రూపాయల ప్రజాధనాన్ని దండుకున్నారని తెలిపారు.మున్సిపల్ అధికారులు మాత్రం ఎటువంటి పర్యవేక్షణ లేకుండా వారి కమిషన్ల కోసం సంతకాలు చేసి బిల్లులు ఇచ్చారు.కాబట్టి తక్షణమే అప్పు ఉన్నటువంటి అధికారుల పైన కమీషనర్ పైన చైర్మన్ పైన చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రజాధనాన్ని కాపాడాలని వారు అన్నారు కాంటాక్ట్ దగ్గర డబ్బులు రికవర్ చేయకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. అలాగే ఈ విషయం సిబిఐకి ఫిర్యాదు చేస్తామని కోర్టులో ప్రజాప్రయోజనాల రాజ్యమేసి న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.

లిఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య బొట్ల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి సుంచు విజేందర్ నాయకులు తోటి దేవదానం పట్టణ కమిటీ సభ్యులు బాల్న వెంకట మల్లయ్య కళ్యాణం లింగం బొట్ల శ్రావణ్ పందిళ్ళ కళ్యాణి పల్లెల లలిత బూడిద ప్రశాంత్ పాము శ్రీకాంత్ నాయకులు బూడిద అంజమ్మ ఎర్ర అనిత ధరావత్ మహేందర్ అజ్మీర సురేష్ నాయక్ పుతుకునూరి కనకాచారి చింతల శ్రీలత దాసగాని సుమ భూక్యా యాకయ్య కొమ్ము గళ్ళ మనీ బండ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# దాతలను ఆదర్శంగా తీసుకుందాం

– వెంకటాపూర్ పాఠశాలలో క్రీడా దుస్తులు, టై, బెల్టు, ఐడెంటి కార్డ్స్ పంపిణీ



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 21 : నంగునూరు మండలంలోని వెంకటాపూర్ గ్రామ పాఠశాలలో క్రీడా దుస్తులు టై , బెల్టు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. తల్లిదండ్రుల ఉపాధ్యాయ సమావేశం ఘనంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సింగబట్టు రామరాజు మాట్లాడుతూ... 2024 – 25 విద్యా సంవత్సరంలో వీడ్కోలు స్వాగత కార్యక్రమం, స్వాతంత్ర్య దినోత్సవం, గురుపూజోత్సవం, బాలల దినోత్సవం, రాజ్యాంగ దినోత్సవం, విజ్ఞాన విహారయాత్ర , గణిత దినోత్సవం, కిచెన్ గార్డెన్ అందమైన చేతిరాత పుస్తకాల పంపిణీ లాంటి కార్యక్రమాలను క్రీడా దుస్తులు, టై, బెల్ట్, ఐడెంటి కార్డ్స్ పంపిణీ లాంటి కార్యక్రమాలు ఘనంగా జరుపుకోవడానికి గ్రామంలోని ప్రజల, యువకుల, పూర్వ విద్యార్థుల, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యుల, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యుల, ప్రత్యేక అధికారి, గ్రామ కార్యదర్శి, గ్రామంలోని నాయకుల సహాయాన్ని తీసుకుంటూ ముందుకు వెళు తున్నామని తెలిపారు. పాఠశాలకు సహాయాన్ని అందించి ఉదారతను చాటుకున్న వెంకటాపూర్ గ్రామ పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులను, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులను, గ్రామ యువకులను, గ్రామ ప్రజలను వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని వెంకటాపూర్ గ్రామ ప్రత్యేక అధికారి ప్రభాకర్ రావు అన్నారు. అనంతరం పాలమాకుల కెనరా బ్యాంక్ మేనేజర్ రాజు గ్రామంలోని యువకులు, ప్రజలు చేస్తున్నటువంటి సేవలను చూసి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రతీ ఒక్కరు కూడా పొదుపును అలవాటు చేసుకోవాలని అలా చేయని పక్షంలో జీవితకాలంలో డబ్బుల విషయంలో కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. పొదుపు చేయడమనేది విద్యార్థి దశనుండే అలవర్చుకోవాలని ఆ అలవాటును పిల్లల తల్లిదండ్రులే నేర్పించవలసిన బాధ్యత ఉందని అన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ భాగ్యశ్రీ పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పిన విషయాన్ని ఏకాగ్రతతో విని ఇంటికి వచ్చిన తర్వాత సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదవాలని, అలా చదివినప్పుడే మీరు గొప్ప వాళ్లు అవుతారని తల్లిదండ్రులకు సంతోషాన్ని కల్పించిన వారవుతారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాగుల రమేశ్ మాట్లాడుతూ... తెలంగాణ ఆహార దినోత్సవం గురించి విద్యార్థులకు తల్లిదండ్రులకు వివరించారు. మనం తీసుకున్న ఆహారం ఔషధంగా తీసుకోవాలి లేకపోతే ఔషధాలే జీవితకాలంలో ఆహారంగా తీసుకోవాల్సి వస్తుందని, జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని అలా చేయని పక్షంలో రానున్న 20 సంవత్సరాల లో ప్రతీ ఇంటిలో కూడా క్యాన్సర్ పేషెంట్ ఉండే అవకాశం ఉందన్నారు. చిన్న వయసు నుండే పిల్లలకు మంచి ఆహారం అందించాలని ఆకుకూరలు, పండ్లు సహజంగా లభించే వాటి గురించి పిల్లలకు తెలియజేసి అవి తీసుకునే విధంగా బాధ్యత వహించవలసిన అవసరం ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు. సమావేశంలో భాగంగా విద్యార్థుల ఉపన్యాసాలు, ఆటపాటలు అందరినీ ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి, రజనీకాంత్, కవిత విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ను భర్తరఫ్ చేయాలి

– రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



తొలి అడుగు, పాల్వంచ, డిసెంబర్ 21 : భారత రాజ్యాంగ నిర్మాత, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హెూం శాఖా మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను యావత్ భారతదేశం ప్రజలు ఖండిస్తున్నారని, అమిత్ షా ను కేంద్ర మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. అమిత్ షా భారతరత్న అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో కొత్వాల నాయకత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు బ్లాక్ బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి కేంద్ర మంత్రి అయిన అమిత్ షా, అంబేద్కర్ పై వ్యాఖ్యానించడం సిగ్గుచేటు అని అన్నారు. అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు, ఒక శక్తి అని, ఆయన యావత్ భారత దేశ ప్రజలకు ఆరాధ్యుడు అని కొత్వాల అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రం పరిగణించి, అమిత్ షా ను కేంద్ర మంత్రివర్గం నుండి వెంటనే భర్తరఫ్ చేయాలని కొత్వాల డిమాండ్ చేశారు. తక్షణమే అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, లేకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని కొత్వాల వెల్లడించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, మహీపతి రామలింగం, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కాల్వ భాస్కర రావు, బద్ది కిషోర్, ఆచార్యులు, కనగాల నారాయణరావు, బాలినేని నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, జమ్ముల సీతారాంరెడ్డి, కాపర్తి వెంకటాచారి, చింతా నాగరాజు, కాపా శ్రీను, వాసుమల్ల సుందర్ రావు, కందుకూరి రాము, ఎస్.కె చాంద్ పాషా, దారా చిరంజీవి, పైడిపల్లి మహేష్, బాశబోయిన అశోక్, ఉండేటి శాంతివర్ధన్, కటుకూరి శేఖర్, భూక్యా గిరి ప్రసాద్, కొత్తపల్లి రవి, వీరమల్ల గణేష్, బండి నాగరాజు, %ాఖ% సత్తార్, కొండలరావు, నగేష్, రాము, నల్లమల్ల సత్యం, ఏలూరి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సి.ఎం వై.ఎస్ జగన్ జన్మదిన వేడుకలు



తొలి అడుగు పరవాడ డిసెంబర్ 21 : పరవాడ మండల స్థానిక వై.సి.పి పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి , సంక్షేమ పథకాల రారాజు ప్రియతమ ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన శుభ సందర్భంగా పార్టీ కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా లిపెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ,ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాసరావు, జడ్పీటీసీ పి.ఎస్ రాజు విచ్చేసి ముందుగా నాయకులు, అభిమానులు సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ మాట్లాడుతూ మన అందరి ప్రియతమ నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని ఈ రోజు పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా జగన్మోహన్ రెడ్డి అభిమానులు అందరూ కూడా జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకుంటున్న సందర్భాలు మనం చూస్తున్నామని, అలాగే పెందుర్తి నియోజకవర్గానికి సంబంధించి మొట్టమొదటిగా పరవాడ స్థానిక వై.సి.పి పార్టీ కార్యాలయంలో పెద్దలందరి నాయకత్వంలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా జరుపుకోవడం జరిగిందని, ఏదైతే జగన్మోహన్ రెడ్డి పేదల తాలూకా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసినటువంటి సందర్భం మనందరం కూడా చూశామని,అయితే కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ అనేటువంటి దొంగ హామీలు తో అధికారంలోకి వచ్చి ప్రజలను నట్టేట ముంచి మోసం చేసారని మండిపడ్డారు. ఇప్పటికే ప్రజలందరూ కూడా కూటమి ప్రభుత్వానికి అధికారం ఇచ్చి తప్పు చేశామని చంద్రబాబు నాయుడు ఇచ్చినటువంటి దొంగ హామీలు నమ్మి , జగన్మోహన్ రెడ్డి లాంటి మంచి నాయకుడిని మనం కోల్పోయాం అనేటువంటి బాధ ఇవాళ ప్రజల్లో ఇప్పటికే మొదలైందని, కచ్చితంగా రాబోయే కాలంలో మళ్లీ వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం, దానికోసం ప్రతి ఒక్క వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు,కార్యకర్త కూడా సమిష్టిగా అందరూ కూడా కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని, పెందుర్తి నియోజకవర్గం పార్టీలో ఉన్నటువంటి నాయకులందరినీ కూడా ఒక తాటిపైకి తీసుకువచ్చి చిన్న చిన్న బేధాలు, సమస్యలు వున్న అవన్నీ కూడా సరిదిద్దుకొని మళ్లీ పెందుర్తి నియోజకవర్గం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేటువంటి విధంగా జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి గా చేయడమే ప్రధాన ధ్యేయంగా పెట్టుకొని ప్రతి ఒక్కరు కూడా కలిసికట్టుగా పనిచేస్తామని తెలియజేస్తూ,పెందుర్తి నియోజకవర్గం ప్రజలు అందరి తరపున మన ప్రియతమ నాయకులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ బందం నాగేశ్వరరావు, జె.సి.ఎస్ కన్వీనర్ వెన్నల సన్యాసిరావు, పరవాడ మండల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, పార్టీ ముఖ్య నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా వార్2

తొలిఅడుగు ,సినిమా :తారక్ ప్రస్తుతం 'వార్ 2'లోని తన పార్ట్‌ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఇప్పటికే ఈ సినిమా చాలా భాగం షూటింగ్ పూర్తయింది. ఇండియాతోపాటు దుబాయ్, మలేషియాలో మూడు షెడ్యూల్స్ పూర్తి చేశారు దర్శకుడు ఆయాన్ ముఖర్జీ. రీసెంట్ షెడ్యూల్‌లో ఎన్టీఆర్ సోలో ఎపిసోడ్స్‌తోపాటు హృతిక్‌పై కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ షెడ్యూల్‌ని పూర్తి చేసుకొని ఇటీవలే తారక్ హైదరాబాద్ చేరుకున్నారట. 'దేవర' షూటింగ్ పూర్తవ్వగానే గ్యాప్ తీసుకోకుండా 'వార్ 2'ని మొదలుపెట్టేశారు తారక్. ఈ సినిమా పూర్తిచేసి, వెంటనే ప్రశాంత్‌నీల్ ప్రాజెక్ట్‌లోకి ఎంట్రీ ఇవ్వాలి. నిజానికి జనవరి నుంచే ప్రశాంత్‌నీల్ సినిమాను పట్టాలెక్కించాలనుకున్నాడు తారక్. కానీ 'వార్2' లేట్ అవ్వడంతో ఈ సినిమా షూటింగ్ ఫిబ్రవరికి మారింది. అందుకే ఎట్టిపరిస్థితుల్లో జనవరిలో 'వార్ 2'కు ముగింపు పలకాలని నిర్ణయించుకున్నారాయన. ఆగస్ట్ నుంచి 'వార్2' ప్రమోషన్స్ కూడా ఎన్టీఆర్ డేట్స్ ఇవ్వాలి. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని యష్‌రాజ్ సంస్థని తారక్ పరుగులు పెట్టిస్తున్నారని వినికిడి.





## ఈ అందాల భామ టాలీవుడ్ కు దూరం అవుతుందా.?

తొలిఅడుగు ,సినిమా :చాలా మంది హీరోయిన్ తెలుగులో సినిమాలు చేసి ఆపై తమిళ్, హిందీ భాషల్లోనూ అవకాశాలు అందుకొని స్టార్స్ గా మారారు. కాగా కొంతమంది బాలీవుడ్ కు చెక్కేశాక తెలుగులో పూర్తిగా సినిమాలు తగ్గించారు. రీసెంట్ డేస్ లో రకుల్, తమన్నా కూడా బాలీవుడ్ పై ఎక్కువగా దృష్టి పెడుతూ టాలీవుడ్ లో జోరు తగ్గించారు. అంతకు ముందుకు కూడా చాలా మంది అందాల భామలు టాలీవుడ్ వదిలి బాలీవుడ్ కు వెళ్లిపోయారు. ఇప్పుడు ఆ లిస్ట్ లోకి మరో ముద్దుగుమ్మ చేరుతుందని వార్తలు వినిపిస్తున్నాయి. తెలుగులో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించింది ఆ అమ్మడు. యంగ్ హీరోలందరి సరసన సినిమాలు చేసింది. కానీ ఇప్పుడు అంతగా అవకాశాలు అందుకోలేకపోతుంది. దాంతో బాలీవుడ్ కు చెక్కేయాలని డిసైడ్ అయ్యింది. ఇంతకూ ఆమె ఎవరంటే..

హీరోయిన్ గా సక్సెస్ కావడం అంత ఈజీ కాదు. ఎంతో మంది కుర్ర హీరోయిన్స్ ఇప్పటికీ స్టార్ డమ్ కోసం ఎదురుచూస్తున్నారు. అవకాశాలు వస్తున్న అదృష్టం కలిసి రాని భామల్లో రాశి ఖన్నా ఒకరు. ముందుగా ఈ చిన్నది బాలీవుడ్ లో సినిమాలు చేసింది. ఆతర్వాత ఊహలు గుసగుసలాడే సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది ఈ వయ్యారి భామ. మొదటి సినిమా మంచి విజయాన్ని అందుకుంది. అలాగే అందం, నటన పరంగాను రాశీ ఖన్నాకు మంచి మార్కులు పడ్డాయి. ఇక రాశీ ఖన్నా తెలుగులో వరుసగా సినిమాలు చేసింది. యంగ్ హీరోలకు జోడీగా నటిస్తూ దూసుకుపోయింది ఈ అమ్మడు. అలాగే తమిళ్ లోనూ ఛాన్స్ లు అందుకుంది. తెలుగులో స్టార్ హీరో ఎన్టీఆర్ నటించిన జై లవ కుశ సినిమాలోనూ నటించింది. కానీ ఈ అమ్మడు అంతగా అవకాశాలు రావడం లేదు. దాంతో ఇటీవలే బాలీవుడ్ లో ఓ వెబ్ సిరీస్ చేసింది. దాంతో ఇప్పుడు బాలీవుడ్ పైనే ఈ చిన్నది ఫఫోకస్ పెడుతుంది. దాంతో రాశీ ఖన్నా టాలీవుడ్ కు దూరం అవుతుంది అని అంటున్నారు కొందరు అభిమానులు. ఇక ఈ అమ్మడు సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ ఫోటో షూట్స్ చేస్తున్నారు. ఇదంతా బాలీవుడ్ లో అవకాశాల కోసమే అని అంటున్నారు. మరి నిజంగానే ఈ అమ్మడు టాలీవుడ్ కు దూరం అవుతుందా లేదా అనేది చూడాలి.

తొలిఅడుగు ,సినిమా : స్త్రీ ప్రాధాన్యతతో కూడిన కథలను ఎంచుకుంటూ కథానాయికగా భిన్నమైన ప్రయాణాన్ని సాగిస్తున్నది ఢిల్లీ భామ తాప్సీ పన్ను. ప్రస్తుతం ఆమె 'గాంధారి' అనే యాక్షన్ థ్రిల్లర్ చేస్తున్నది. దేవాశిష్ మఖిజా దర్శకత్వంలో కనికా ధిల్లాన్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా షూటింగ్ మొదలైంది. పల్లెటూరి యువతిగా ఇందులో తాప్సీ నటిస్తున్నట్టు ఆమె తన ఇన్‌స్టాలో పొందుపరచిన స్టిల్స్ చెబుతున్నాయి. ఇదిలావుంటే.. ఈ సినిమా స్టిల్స్‌తోపాటు ఓ క్యాప్షన్‌ని జత చేసింది తాప్సీ. 'ప్రియమైన దేవుడా.. నన్నెప్పుడూ మంచికి దూరం చేయకు. నా అభ్యర్థనను మన్నించి నాకు విజయాన్ని కటాక్షించు' అనేది ఈ క్యాప్షన్ సారాంశం. వచ్చేఏడాది చివర్లో ఈ సినిమా విడుదల కానుంది.



## వచ్చేఏడాది చివర్లో ఈ సినిమా విడుదల కానుంది.

## ఆయన డైరెక్షన్‌లో నటించాలనుంది

తొలిఅడుగు ,సినిమా :'కాంతారా' తర్వాత దర్శక, నిర్మాతలంతా రిషబ్ శెట్టి డేట్స్ కోసం క్యూ కడుతుంటే.. ఆయన మాత్రం ఓ డైరెక్టర్‌తో సినిమా చేయాలనుందని ఓ ఇంటర్వ్యూలో ఓపెన్ స్టేట్మెంట్ ఇచ్చేశారు. ఆ దర్శకుడెవరో కాదు.. మన సందీప్‌రెడ్డి వంగా. వివరాల్లోకెళ్తే.. నటుడు రానా ఓ టాక్‌షోని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ టాక్‌షోను రానా వైరైటీగా ప్లాన్ చేశారు. తను ఏ స్టార్‌ని ఇంటర్వ్యూ చేసినా.. అది సదరు స్టార్ ఇంట్లోనే షూట్ చేయబడుతుందనమాట. ఈ క్రమంలో రిషబ్‌శెట్టిని ఇంటికెళ్లి కలిశారు రానా. ఈ ఇంటర్వ్యూలో భాగంగా తనకిష్టమైన దర్శకుడెవరు? ఎవరి డైరెక్షన్‌లో నటించాలని ఉంది? అని రానా ప్రశ్నించగా.. 'నాకు సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో నటించాలని ఉంది. తనలా ఎవరూ ఆలోచించరు. ఆయన సినిమాను చూసే దృక్కోణం వేరుగా ఉంటుంది. అందుకే ఆయన డైరెక్షన్‌లో నటించాలని ఉంది. ఆయన చేసే ఏ సినిమాలోనైనా నటించేందుకు నేను సిద్ధం' అని ఓపెన్ స్టేట్మెంట్ ఇచ్చేశారు రిషబ్ శెట్టి. మరి రిషబ్ ఎలాగూ ఇంట్రస్ట్ చూపిస్తున్నాడు కాబట్టి సందీప్ ఏమంటాడో చూడాలి.



## అనుకున్నట్టే ట్రోల్ చేశారు

తొలిఅడుగు ,సినిమా :మాటల్లో పొరపాట్లు దొర్లడం సహజం. ముఖ్యంగా సినిమాల విషయంలో ఓ పేరుకు బదులు మరో పేరు చెప్పేయడం ప్రతి ఒక్కరికీ జరుగుతూనే ఉంటుంది. ఇటీవల రష్మిక మందన్నా ఓ ఇంటర్వ్యూలో అలాంటి పొరపాటే చేసింది. విజయ్ 'గిల్లీ' సినిమా గురించి మాట్లాడుతూ 'నేను థియేటర్లో చూసిన తొలి సినిమా 'గిల్లీ'. వెండితెరపై చూసిన తొలి హీరో విజయ్ సార్. అందులోని పాటలంటే నాకు చాలా ఇష్టం. ఆ పాటలకు ఎన్నోసార్లు స్టేజ్‌పై డాన్సులు చేశా.' అని చెప్పుకొచ్చింది. అంతవరకూ బాగానే ఉంది.. చివర్లో 'గిల్లీ.. తెలుగులో మహేశ్ సార్ నటించిన 'పోకిరి'కి రీమేక్' అని సెలవిచ్చేసింది. నిజానికి 'గిల్లీ'.. మహేశ్ 'ఒక్కడు' సినిమాకు రీమేక్. మరి సోషల్ మీడియా ఊరుకుంటుందా!? ట్రోల్స్ మొదలయ్యాయి. ఆ వీడియో షేర్ చేస్తూ, రష్మికను ఆటపట్టించడం మొదలుపెట్టారు. దాంతో నాలిక కరుచుకున్న మన నేషనల్ క్రష్.. వెంటనే మరో వీడియో పోస్ట్ చేసింది.. 'గిల్లీ.. ఒక్కడు రీమేక్ కదా.. ఇంటర్వ్యూ అవ్వగానే అనుకున్నా వీడియోను ట్రోల్ చేస్తారని. అనుకున్నట్టే జరిగింది.. నిజంగా సారీ.. 'పోకిరి'ని అదే పేరుతో తమిళంలో రీమేక్ చేశారుకదా.. నాకు తెలుసు. ఏదేమైనా నాకు వారి సినిమాలన్నీ ఇష్టమే..' అంటూ ఫన్నీ ఎమోజీలు జోడించింది రష్మిక. ఇదిలావుంటే.. 'పుష్ప2' హిట్‌తో మంచి జోష్ మీదున్న ఈ అందాల భామ చేతులో ప్రస్తుతం దక్షిణాదితోపాటు బాలీవుడ్ ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. కుబేరా, ఛావా, సికిందర్, ది గర్ల్‌ఫ్రెండ్ చిత్రాల్లో ఆమె నటిస్తున్నది.

